





వార్త మిర్రర్
తెలుగు దినపత్రిక

శుక్రవారం,
మార్చి 20,2026

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


# గ్లోబల్ ఫిల్మ్ హబ్‌గా తెలంగాణ



- ప్రపంచ సినీ రంగానికి కేంద్రంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దే ప్రణాళిక
- చిత్రీకరణ అనుమతుల కోసం సింగిల్ విండో విధానం రూపకల్పన
- పెట్టుబడిదారులకు భద్రత, పారదర్శకతపై ప్రభుత్వ హామీ
- గద్దర్ ఫిల్మ్ అవార్డుల ద్వారా కళారంగానికి ప్రోత్సాహం
- తెలుగు సినిమా గ్లోబల్ మార్కెట్‌లో మరింత విస్తరణ
- అంతర్జాతీయ సంస్థల రాకతో హైదరాబాద్‌కు పెరుగుతున్న గుర్తింపు
- చరిత్రాత్మకంగా అభివృద్ధి చెందిన సినీ పరిశ్రమకు కొత్త దిశ
- సమాజ మార్పులో సినిమాల పాత్రను బలపరిచే ప్రయత్నం

హైదరాబాద్: ప్రపంచ సినీ పరిశ్రమ దృష్టిని ఆకర్షించే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం వ్యూహాత్మక చర్యలు చేపడుతోంది. ఆధునిక సాంకేతిక వసతులు, అంతర్జాతీయ స్థాయిలో పెరుగుతున్న గుర్తింపు నేపథ్యంలో హైదరాబాద్‌ను గ్లోబల్ ఫిల్మ్ హబ్‌గా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. చిత్ర నిర్మాణానికి అవసరమైన అనుమతులను ఒకే వేదికపై అందించే సింగిల్ విండో విధానాన్ని ప్రవేశపెట్టే దిశగా ప్రభుత్వం ముందడుగు వేస్తోంది. హైటెక్స్‌లో జరిగిన తెలంగాణ గద్దర్ ఫిల్మ్ అవార్డుల కార్యక్రమంలో పాల్గొన్న సీఎం, సినీ పరిశ్రమ పురోగతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. నెట్‌ఫ్లిక్స్ వంటి గ్లోబల్ సంస్థలు హైదరాబాద్‌లో తమ కార్యకలాపాలు విస్తరించడం నగరానికి అంతర్జాతీయ గుర్తింపును మరింత పెంచుతోందని పేర్కొన్నారు. సినిమాను కేవలం వినోద మాధ్యమంగా కాకుండా ఒక భారీ పరిశ్రమగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని ప్రభుత్వం భావిస్తోంది. తెలుగు చిత్రాలు భాషా అడ్డంకులను

(మిగతా 2వ పేజీలో)



# గల్ఫ్‌లో యుద్ధ జ్వాలలు

**చమురు, గ్యాస్ కేంద్రాలపై వరుస దాడులతో గల్ఫ్‌లో ఉద్రిక్తతలు**

- డ్రోన్లు, క్షిపణులతో ఇరాన్ దాడులు.. ఇజ్రాయెల్ ప్రతీకారం
- ప్రపంచ మార్కెట్లపై తీవ్ర ప్రభావండ చమురు ధరల్లో ఎగిసిపాటు
- పశ్చిమాసియాకు అమెరికా సైనిక చర్యల సూచనలు
- అరబ్ దేశాల ఖండనలు.. దౌత్య ఉద్రిక్తతలు పెరుగుదల
- అంతర్జాతీయ విమాన, వాణిజ్య రవాణాపై ప్రభావం
- ప్రపంచ నాయకుల మధ్య అత్యవసర చర్చలు

దుబాయ్: పశ్చిమాసియా ప్రాంతంలో యుద్ధ పరిస్థితులు మరింత తీవ్రరూపం దాల్చాయి. గల్ఫ్‌లోని కీలక చమురు, సహజ వాయు కేంద్రాలపై ఇరాన్ జరిపిన భారీ దాడులు అంతర్జాతీయంగా ఆందోళన కలిగిస్తున్నాయి. పలు రిఫైనరీలు అగ్నికి ఆహుతవగా, సముద్ర మార్గాల్లో నౌకలపైనా దాడులు జరగడం పరిస్థితిని మరింత ఉద్రిక్తంగా మార్చింది. ఇజ్రాయెల్‌పై వరుస దాడులతో ఉద్రిక్తతలు పతాక స్థాయికి చేరుకున్నాయి. ఈ పరిణామాలతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం స్పష్టంగా కనిపించింది. ముడి చమురు ధర బ్యారెల్‌కు ఒక దశలో 118 డాలర్ల వరకు ఎగసి, తర్వాత కొంత తగ్గింది. స్టాక్ మార్కెట్లు భారీగా కుదేలయ్యాయి. భారత్‌లోనే లక్షల కోట్ల

(మిగతా 2వ పేజీలో)



## శాంతి కోసం దౌత్య మార్గాలకే ప్రాధాన్యం: ప్రధాని మోదీ

**పశ్చిమాసియాలో ఇంధన సదుపాయాలపై దాడులపై ఆగ్రహం**

- ప్రపంచ ఇంధన మార్కెట్‌కు తీవ్ర ముప్పు అని ఆందోళన
- పలు దేశాధినేతలతో అత్యవసర ఫోన్ చర్చలు
- హోర్ముజ్ జలసంధిలో నౌకాయాన భద్రతపై దృష్టి
- ఖతర్ నుంచి ఎల్‌ఎన్‌జీ సరఫరాపై ప్రభావం ఆశంక
- ఇంధన వ్యవస్థలపై దాడులు ఆపాలన్న భారత్ విజ్ఞప్తి
- అంతర్జాతీయ సహకారంతోనే పరిష్కారం సాధ్యం

న్యూఢిల్లీ: పశ్చిమాసియా ప్రాంతంలో కీలక ఇంధన వనరులపై కొనసాగుతున్న దాడులపై భారత్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ పరిణామాలు ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక, వ్యూహాత్మక స్థిరత్వాన్ని దెబ్బతీసే అవకాశముందని పేర్కొంది. ఇప్పటికే ఒడిదొడుకుల్లో ఉన్న గ్లోబల్ ఇంధన రంగంపై ఈ ఘటనలు మరింత ప్రతికూల ప్రభావం చూపవచ్చని విదేశాంగ శాఖ ఆందోళన వ్యక్తం చేసింది. ఇరాన్‌లోని ప్రధాన గ్యాస్ కేంద్రాలపై ఇజ్రాయెల్ దాడులు, అనంతరం ఖతర్‌లోని రస్ లఫాన్ ఎల్‌ఎన్‌జీ సౌకర్యం, సౌదీ అరేబియాలోని అతిపెద్ద చమురు స్థావరాలపై ఇరాన్ ప్రతిస్పందన ప్రాంతంలో ఉద్రిక్తతలను మరింత పెంచింది. ఈ పరిణామాలు భారత్‌ను కలవరపరిచినట్లు విదేశాంగ శాఖ ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ తెలిపారు. పౌర అవసరాలకు సంబంధించిన మౌలిక వనరులు, ఇంధన వ్యవస్థలపై దాడులు అనవసరమని, వెంటనే నిలిపివేయాలని భారత్ పిలుపునిచ్చింది.


**మోదీ ఆందోళన వ్యక్తం**


# ‘రైతు నామ సంవత్సరం’గా ఉగాది

- వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చే దిశగా ప్రభుత్వ సంకల్పం
- రైతు సంక్షేమమే పాలనలో ప్రధాన అజెండా: సీఎం రేవంత్‌రెడ్డి
- ఈ నెల 22న మరో విడత రైతు భరోసా నిధుల విడుదల
- రూ.2 లక్షల రుణమాఫీతో రైతులకు ఉపశమనం
- ధరణి సమస్యలకు భూభారతి ద్వారా పరిష్కారం
- 70% కుటుంబాలు వ్యవసాయంపై ఆధారపడుతున్నాయన్న సీఎం
- మంచి వర్షాలు, పంటలాభం సూచించిన పంచాంగం
- రాష్ట్రానికి అభివృద్ధి, కానీ ఆర్థిక ఒత్తిళ్లపై హెచ్చరిక

హైదరాబాద్: రాష్ట్రంలో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి రైతు స్థాయిని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. శ్రీ పరాభవ నామ సంవత్సరాన్ని ‘రైతు నామ సంవత్సరం’గా ప్రకటిస్తూ రైతు సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. రవీంద్రభారతిలో నిర్వహించిన ఉగాది వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న సీఎం, వ్యవసాయం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలుస్తోందని పేర్కొన్నారు. రాష్ట్రంలో సుమారు 70 శాతం కుటుంబాలు ఈ రంగంపై ఆధారపడి జీవిస్తున్నాయని చెప్పారు. ఈ నేపథ్యంలో రైతులకు ఆర్థిక భరోసా కల్పించేందుకు పలు కీలక చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. రైతులను రుణబాధల నుంచి విముక్తి చేయడానికి రూ.2 లక్షల వరకు

(మిగతా 2వ పేజీలో)






## నేడే రాష్ట్ర బడ్జెట్.. 3.35 లక్షల కోట్ల భారీ బడ్జెట్

- గత ఏడాదితో పోలిస్తే సుమారు 10% పెరుగుదలతో బడ్జెట్ అంచనా
- ట్రిలియన్ డాలర్ ఆర్థిక లక్ష్యానికి అనుగుణంగా ప్రతిపాదనలు
- సంక్షేమానికి రూ.లక్ష కోట్లకు పైగా కేటాయింపులు సూచన
- విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలకు ప్రాధాన్యం
- పాత పథకాల కొనసాగింపుతో పాటు ఆరు కొత్త పథకాలు



### గ్యాస్ బుకింగ్ పేరిట సైబర్ మోసం
## వాట్సాప్ ఫైల్స్‌తో జాగ్రత్త!

- ‘APK ఫైల్స్’ ద్వారా డేటా దొంగిలింపు ప్రమాదం
- అనుమానాస్పద లింకులు, యాప్స్ డౌన్‌లోడ్ చేయొద్దని హెచ్చరిక
- గ్యాస్ సరఫరాపై ఎలాంటి అంతరాయం లేదని కేంద్రం భరోసా
- అధికారిక ప్లాట్‌ఫామ్‌ల ద్వారానే బుకింగ్ చేయాలని సూచన



## కొత్తగూడెంలో భారీ గంజాయి పట్టివేత

- రూ.52 లక్షల మత్తు పదార్థం స్వాధీనం
- జూలూరుపాడు వద్ద వాహన తనిఖీల్లో 105 కిలోల గంజాయి పట్టుబాటు
- రెండు కార్లలో దాచిన 52 ప్యాకెట్లు గుర్తించిన పోలీసులు
- ముగ్గురు నిందితులు అరెస్ట్ మరికొందరు పరారీలో
- ఏపీ నుంచి హైదరాబాద్‌కు తరలింపే లక్ష్యంగా దందా

# తాజ్ పూర్ లో పేద మైనార్టీ కుటుంబాలకు రంజాన్ తోఫా పంపిణీ




**సర్పంచ్ ర్యాకల సంతోష- శ్రీనివాస్ ఆధ్వర్యంలో 120 కుటుంబాలకు అందజేత**

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష- శ్రీనివాస్ ఆధ్వర్యంలో వారి సొంత నిధులతో పేద ముస్లిం మైనారిటీ కుటుంబాలకు రంజాన్ తోఫా ఇవ్వడం జరిగింది

**గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ మాట్లాడుతూ**

గ్రామంలో పేద ముస్లిం కుటుంబాలు ఎక్కువగా ఉండటం వల్ల వారు పండుగ రోజు సంతోషంగా ఉండాలని కోరుకుంటూ వారి కుటుంబాలకు ఈ రంజాన్ తోఫా అందించడం జరిగింది అన్నారు. అదేవిధంగా గ్రామంలో ఏ వర్గాల వారికైనా ఆపద వస్తే వారి వెన్నంటే ఉంటూ ఆ బాధను వారి భుజాలపై మోస్తూ గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని వారు తెలిపారు

**డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ**



మూడు సంవత్సరాల నుండి గ్రామంలో పేద ముస్లిం మైనారిటీ కుటుంబాలకు వారి సొంత నిధులతో ఈ రంజాన్ తోఫాను అందిస్తున్నామని తెలుపుతూ గతంలో బిఆర్ఎస్ హయంలో భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టే వారిని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రంజాన్ తోఫా గ్రామంలో ఒక్కరికి కూడా అందలేదని వారు విచారం వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డిని ఆదర్శంగా తీసుకొని వారి అడుగుజాడల్లో నడుస్తూ ఈ ముస్లిం కుటుంబాలకు ఈ రంజాన్ తోఫా అందిస్తున్నానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేయడానికి కనిపించే ముస్లింలు రంజాన్ తోఫా అందించడానికి కనిపించరా అని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. అదేవిధంగా గ్రామంలో గల ముస్లిం మహిళ ఆమె భర్త చనిపోయిన తర్వాత తనకి ఉండడానికి ఇల్లు కూడా లేదని గమనించి వారికి సొంత నిధులతో దాదాపు లక్ష రూపాయలతో ఒక గృహాన్ని నిర్మించి రంజాన్ రోజు గృహప్రవేశం నిర్వహిస్తున్నట్లు ఈ సందర్భంగా వారు తెలిపారు. గ్రామంలో ముస్లిం సోదరులకే కాకుండా హిందువులు అయినా ఇతర ఏ వర్గాల ప్రజలకైన ఎటువంటి సహాయానికైనా వారు ఎల్లప్పుడూ ముందుంటానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వరిగంటి కృష్ణ, వార్డు సభ్యులు పల్లెపాటి కృష్ణ, ఎస్కే గాలిబి యాకుబ్, బొమ్మరపు రామకృష్ణ, బొమ్మారపు లక్ష్మీ బాలరాజు, బిట్కూరు మహేష్, వరిగంటి మానస నాగరాజు, ఎస్కేహైమద్ మరియు మాజీ వార్డు మెంబర్స్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, గ్రామ ముస్లిం నాయకులు, ముస్లిం మైనారిటీ సోదరులు, మహిళలు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# మహేశ్వరం గ్రీన్ ఫీల్డ్స్ లో కుటుంబ సభ్యులతో పచ్చటి ప్రకృతి వనంలో ఉగాది సంబరాలు

**ఇన్వెస్ట్ చేసిన ప్రాంతంలోనే కుటుంబ సభ్యులతో ప్రకృతి ఒడిలో వనభోజనాలు**

**పిల్లలతో ఆడుకోవడం, ఔషధ మొక్కలను చూడటం, పండిన పండ్లను తినటం వారికి ఎంతో ఆహ్లాదకరం**





మహేశ్వరం వార్త మిర్రర్ ప్రతినిధి



భాగ్యనగరంలో నివసించే ప్రజలు అత్యంత చరవేగంగా అభివృద్ధి చెందుతున్న మహేశ్వరం మండలంలో ఇన్వెస్ట్ చేసిన ఫామ్ ల్యాండ్స్ లో వారాంతరాల్లో లేదా ప్రతి పండుగ సందర్భంలో కుటుంబ సభ్యులతో కలిసి వారు ఇన్వెస్ట్ చేసిన ప్రకృతి వనంలో వన భోజనాలు చేస్తూ, వారి ప్లాట్ లో పెరిగిన చెట్లని చూస్తూ ఆనందిస్తూ, వాటికి కాసిన పండ్లను తింటూ ఆనందిస్తూ, పిల్లల ఆటపాటలతో ఆనందంగా గడుపుతున్నారు. నేటి భాగ్యనగర ప్రజలు ఓ ఆర్ ఆర్ సమీపంలో ఫామ్ లాండ్స్ ను అందుకే ఎన్నుకోవడం విశేషం.! ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని మహేశ్వరం పట్టణ సమీపంలో ఉన్న గ్రీన్ ఫీల్స్ లేఔట్ లో ఉగాది నాడు ఆ లేఔట్ లో ఇన్వెస్ట్ చేసిన వారు కుటుంబ సమేతంగా విచ్చేసి పిల్లల ఆటపాటలతో చెట్లకు పండిన పండ్లు తింటూ మొలిచిన చెట్లను చూసి ఆనంద పడుతూ ఎంతో ఆనందిస్తున్నారు ఇన్వెస్టర్లు ఇక మునుముందు వచ్చే పండుగలు, వారాంతరాల్లో వారు ఇన్వెస్ట్ చేసిన పామ్ ల్యాండ్స్ లోనే ప్రకృతి వనంలో జరుపుతారు అనేది నిజం

# గ్లోబల్ ఫిల్మ్ హబ్‌గా తెలంగాణ

అధిగమించి దేశవ్యాప్తంగా, విదేశాల్లోనూ ప్రేక్షకాదరణ పొందుతున్నాయని సీఎం చెప్పారు. 'బాహుబలి', 'పుష్ప', 'కల్కి' వంటి చిత్రాలు ఈ మార్పుకు ప్రతీకలని ఆయన వివరించారు.

**హైదరాబాద్ సినీ కేంద్రంగా ఎదిగిన ప్రయాణం**

చెన్నై నుంచి హైదరాబాద్‌కు సినీ పరిశ్రమ మారడంలో ఎన్టీఆర్, ఏఎన్ఆర్, కృష్ణ, రామానాయుడు వంటి ప్రముఖుల పాత్రను సీఎం గుర్తుచేశారు. రామోజీ ఫిల్మ్ సిటీ స్థాపనతో ఈ రంగానికి మరింత బలం చేకూరిందని చెప్పారు. భవిష్యత్తులో ఈ రంగాన్ని మరింత విస్తరించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు.

**గద్దర్ స్ఫూర్తితో అవార్డులు**

సినిమా అవార్డులకు గద్దర్ పేరు పెట్టడం వెనుక ఉన్న ఉద్దేశాన్ని సీఎం వివరించారు. గద్దర్ కేవలం కళాకారుడే కాకుండా ప్రజల్లో చైతన్యం నింపిన వ్యక్తిగా ఆయనను కొనియాడారు. సమాజ సమస్యలను ప్రతిబింబించే సినిమాలు రావాలనే ఉద్దేశంతో ఈ అవార్డులను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు.

**సమాజంపై సినిమాల ప్రభావం**

సినిమా ఒక శక్తివంతమైన మాధ్యమమని, అది సమాజాన్ని ప్రభావితం చేసే సామర్థ్యం కలిగి ఉందని సీఎం అన్నారు. మార్పుకు దారితీసే సందేశాత్మక చిత్రాలు మరింతగా రావాలని ఆయన ఆకాంక్షించారు. గద్దర్ ఆలోచనలతో సమాజ చైతన్యాన్ని పెంపొందించే సినిమాలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.

**పెట్టుబడిదారులకు భరోసా**

హైదరాబాద్ ప్రపంచంలోనే సురక్షిత నగరాల్లో ఒకటిగా నిలుస్తోందని సీఎం తెలిపారు. అంతర్జాతీయ ఉద్రిక్తతల మధ్య కూడా నగరం ప్రశాంతంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. సినీ రంగంతో పాటు ఇతర రంగాల్లోనూ పెట్టుబడులు పెట్టేందుకు తెలంగాణ అనుకూల వాతావరణం కల్పిస్తోందని పేర్కొన్నారు.

**గ్లోబల్ గుర్తింపు దిశగా అడుగులు**

విదేశీ పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రభుత్వం పలు చర్యలు చేపడుతోందని సీఎం చెప్పారు. పెట్టుబడిదారులకు పూర్తి భద్రత, పారదర్శక విధానాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. మొత్తంగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలతో హైదరాబాద్ ఐటీ, ఫార్మా రంగాలకే పరిమితం కాకుండా అంతర్జాతీయ సినీ కేంద్రంగా ఎదిగే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

# శాంతి కోసం దౌత్య మార్గాలకే ప్రాధాన్యం: ప్రధాని మోదీ

ఫోన్‌లో మాట్లాడారు. ఫ్రాన్స్, ఒమన్, మలేసియా, జోర్డాన్ నాయకులతో జరిగిన చర్చల్లో పరిస్థితులపై సమగ్రంగా విశ్లేషించారు.

ఈ సంభాషణల్లో ఉద్రిక్తతలు తగ్గించేందుకు చర్చలు, మధ్యవర్తిత్వం మాత్రమే మార్గమని మోదీ స్పష్టం చేశారు. శాంతి, స్థిరత్వం కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇంధన వనరులపై దాడులు తీవ్రంగా గర్హనీయమని అభిప్రాయపడ్డారు.

**హోర్ముజ్ ప్రాధాన్యం**

ప్రపంచ వాణిజ్యానికి కీలకమైన హోర్ముజ్ జలసంధిలో నౌకాయానం అంతరాయం లేకుండా కొనసాగాలని భారత్ పేర్కొంది. ఈ మార్గంలో భద్రతను పునరుద్ధరించడం అత్యవసరమని మోదీ సూచించారు. ఖతర్ నుంచి భారత్ దిగుమతి చేసుకునే ఎల్ఎన్‌జీ పరిమాణం అధికంగా ఉండటంతో అక్కడి పరిణామాలు దేశ ఇంధన అవసరాలపై ప్రభావం చూపే అవకాశముందని అధికారులు అంచనా వేస్తున్నారు. అందువల్ల పరిస్థితులపై ప్రభుత్వం అప్రమత్తంగా ఉంది. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రపంచ దేశాల మధ్య సమన్వయం అవసరమని భారత్ భావిస్తోంది. శాంతి పునరుద్ధరణకు అన్ని దేశాలు కలిసి కృషి చేయాలని పిలుపునిస్తోంది. ఈ దిశగా తీసుకునే చర్యలకు భారత్ మద్దతు ఇస్తుందని ప్రధాని తెలిపారు.

పాక్‌పై వ్యాఖ్యలు

ఇక అణ్వాయుధాలు, క్షిపణి వ్యవస్థల విస్తరణలో పాకిస్తాన్ గోప్య చర్యలు కొనసాగిస్తున్నట్టు వచ్చిన నివేదికలపై భారత్ స్పందించింది. ఇటువంటి చర్యలు పాక్‌కు సహజమని, ప్రపంచ భద్రతకు అది ముప్పుగా మారుతోందని విదేశాంగ శాఖ అభిప్రాయపడింది. మొత్తంగా పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్త పరిస్థితులు ప్రపంచ ఇంధన సరఫరా వ్యవస్థలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. పరిస్థితులు త్వరగా చక్కబడేందుకు దౌత్య మార్గాలే సరైన పరిష్కారమని భారత్ స్పష్టంగా తెలియజేస్తోంది.

# 'రైతు నామ సంవత్సరం'గా ఉగాది

రుణమాఫీ అమలు చేసినట్లు సీఎం వివరించారు. అలాగే రైతు భరోసా పథకం కింద ఇప్పటికే వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశామని తెలిపారు. ఈ నెల 22న మరో విడత నిధులను విడుదల చేయనున్నట్లు ప్రకటించారు.

**భూసమస్యలకు పరిష్కారం**

గతంలో రైతులను ఇబ్బంది పెట్టిన ధరణి వ్యవస్థను తొలగించి, భూభారతి ద్వారా సమస్యలకు పరిష్కారం చూపుతున్నామని సీఎం గుర్తుచేశారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో రైతులకు రక్షణ కల్పించేందుకు ప్రభుత్వం అప్రమత్తంగా పనిచేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సీఎం కొత్త పంచాంగాన్ని ఆవిష్కరించగా, వేద పండితులు ఆశీర్వాదాలు అందించారు. అనంతరం కళాకారులు, పండితులను సన్మానించారు.

**పంచాంగ సూచనలు**

ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు అనుకూలంగా ఉండి సమృద్ధిగా వర్షాలు కురిసే అవకాశముందని పండితులు తెలిపారు. దీంతో రాష్ట్రం ధాన్య ఉత్పత్తిలో ముందంజలో నిలుస్తుందని అంచనా వేశారు. ఆరోగ్య రంగంలో కూడా మెరుగుదల ఉంటుందని సూచించారు. గ్రామీణాభివృద్ధి, వ్యవసాయ రంగాల్లో ప్రభుత్వానికి మంచి గుర్తింపు వస్తుందని పంచాంగం సూచించినప్పటికీ, ఆర్థిక పరంగా కొంత ఒత్తిడి ఎదురయ్యే అవకాశముందని హెచ్చరించారు. ఇతర రాష్ట్రాలతో నీటి పంపకాల విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు.

**పాలనలో సమతుల్యత అవసరం**

పాలనలో వివిధ వర్గాల మధ్య ప్రభావం కోసం పోటీ పెరిగే అవకాశముందని, అయితే ధర్మబద్ధంగా వ్యవహరించే వారికి విజయం సాధ్యమవుతుందని పండితులు అభిప్రాయపడ్డారు. మొత్తంగా ఈ పరాభవ నామ సంవత్సరం వ్యవసాయ రంగానికి అనుకూలంగా ఉండే అవకాశాలున్నాయని, ప్రభుత్వం చేపడుతున్న చర్యలతో రైతుల స్థితిగతులు మరింత మెరుగుపడతాయని స్పష్టమవుతోంది.

# గ్యాస్ బుకింగ్ పేరిట సైబర్ మోసం వాట్సాప్ ఫైల్స్‌తో జాగ్రత్త!

## 'APK ఫైల్స్' ద్వారా డేటా దొంగిలింపు ప్రమాదం




న్యూఢిల్లీ: ఎల్పీజీ గ్యాస్ బుకింగ్ పేరుతో కొత్త తరహా సైబర్ మోసాలు పెరుగుతున్నాయని కేంద్ర ప్రభుత్వం హెచ్చరించింది. 'GAS BILL UPDATE APK' వంటి ఫైల్స్‌ను వాట్సాప్ ద్వారా పంపిస్తూ వినియోగదారులను మోసం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపింది. ఇలాంటి ఫైల్స్‌ను డౌన్‌లోడ్ చేస్తే వ్యక్తిగత సమాచారం, బ్యాంక్ వివరాలు సైబర్ నేరగాళ్ల చేతికి వెళ్లే ప్రమాదం ఉందని అధికారులు స్పష్టం చేశారు. అందువల్ల అనుమానాస్పద యాప్‌లు, లింకులు ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపయోగించవద్దని సూచించారు. గ్యాస్ బుకింగ్ కోసం కేవలం అధికారిక యాప్‌లు, వెబ్‌సైట్లు మాత్రమే వినియోగించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. దేశవ్యాప్తంగా ఎల్పీజీ సరఫరా సక్రమంగా కొనసాగుతోందని, కొరతపై వస్తున్న వదంతులను నమ్మవద్దని కేంద్రం తెలిపింది.

# కొత్తగూడెంలో భారీ గంజాయి పట్టివేత

కొత్తగూడెం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పోలీసులు భారీగా గంజాయి స్వాధీనం చేసుకున్నారు. జూలూరుపాడు మండల కేంద్రంలో నిర్వహించిన వాహన తనిఖీల్లో సుమారు రూ.52 లక్షల విలువైన 105.54 కిలోల గంజాయిని పట్టుకున్నారు. ఈ ఘటనలో ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. పక్కా సమాచారంతో పోలీసులు సీసీఎస్ బృందంతో కలిసి రెండు కార్లను ఆపి తనిఖీ చేయగా, అందులో దాచిన 52 గంజాయి ప్యాకెట్లు బయటపడ్డాయి. నిందితులు మత్తు పదార్థాన్ని రహస్యంగా తరలిస్తున్నట్లు గుర్తించారు. అరెస్టైన వారు నల్గొండ, రంగారెడ్డి జిల్లాలకు చెందినవారిగా పోలీసులు వెల్లడించారు. విచారణలో వారు ఆంధ్రప్రదేశ్‌లోని కలిమెల, డొంకరాయి ప్రాంతాల నుంచి గంజాయిని సేకరించి భద్రాచలం, పాల్వంచ, కొత్తగూడెం మార్గంగా హైదరాబాద్‌కు తరలించాలని యత్నించినట్లు తెలిసింది. ఈ కేసులో రెండు కార్లు, నాలుగు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్న పోలీసులు, పరారీలో ఉన్న మరికొందరి కోసం గాలింపు చర్యలు కొనసాగిస్తున్నారు.



# జాతీయ సమైక్యత, విశ్వగురు భారత్ అర్.ఎస్.ఎస్ ధ్యేయం...

### జిల్లా కార్యవాహ్ గోల్కొండ నాగరాజు జీ...



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మార్చి 19

ఉగాది వంటి హిందూ పండుగలు ఖగోళ శాస్త్రం, ప్రకృతి మార్పులు, ధర్మం అధర్మంపై సాధించిన విజయానికి ప్రతీకలని, జాతీయ సమైక్యత, విశ్వగురు భారత్ సంఘ ధ్యేయమని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ జిల్లా కార్యవాహ్ గొల్కొండ నాగరాజు పేర్కొన్నారు. గురువారం రాయికల్ లో జరిగిన సంఘ ఉగాది ఉత్సవానికి ముఖ్య వక్తగా పాల్గొని ఆయన మాట్లాడుతూ ఉగాది కేవలం కొత్త సంవత్సర ప్రారంభమే కాకుండా, ప్రకృతి పునరుత్థానం సాంస్కృతిక పునరుజ్జీవానికి సంకేతమని ఆయన అన్నారు. హిందువుల అనైక్యత కారణంగా సనాతన ధర్మం గతంలో పతన దిశగా వెళ్లిందని, విద్యా, సాంస్కృతిక విభజనలు దేశాన్ని బలహీనపరిచాయని పేర్కొన్నారు. 1947లో వచ్చిన స్వాతంత్ర్యం రాజకీయ పరమైనదే గాని, సాంస్కృతిక స్వాతంత్ర్యం కాదని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ పరిస్థితులను ముందుగానే గ్రహించిన ఆద్య సర్ సంఘచాలక్ పరమపూజనీయ డాక్టర్ కేశవ్ బాలిరామ్ హెడ్గేవార్ (డాక్టర్ జీ) 1925లో తన 36 ఏళ్ల వయసులో సంఘాన్ని స్థాపించి, జాతీయ భావాలు కలిగిన వ్యక్తుల నిర్మాణమే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగారని, వారి జీవిత కాలంలో చిన్న భారతదేశాన్ని చూసారని తెలిపారు. సంఘం నిత్యశాఖల ద్వారా “ఈ భూమి నాది నేను ఈ భూమి పుత్రుడను” అనే దేశభక్తి భావనను పెంపొందిస్తోందన్నారు.దేశ చరిత్రలో సంఘం కీలక పాత్ర పోషించిందని, కాశ్మీర్ విలీన సమయంలో ద్వితీయ సర్ సంఘచాలక్ గురూజీ హరిసింగ్‌తో చర్చలు జరిపి దేశ సమగ్రతకు తోడ్పడిన విషయాన్ని గుర్తుచేశారు. 1962 చైనా యుద్ధ సమయంలో స్వయంసేవకులు దేశ రక్షణలో పాల్గొన్నారని, ఆ తరువాత 1963 గణతంత్ర దినోత్సవ పరేడ్‌లో పాల్గొనేందుకు అప్పటి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ సంఘాన్ని ఆహ్వానించారని, 3 వేల మంది స్వయం సేవకులు ఘోష్ తో పరేడ్ చేసిన విషయాన్ని ప్రస్తావించారు. భారత్‌ను శక్తివంతమైన దేశంగా తీర్చిదిద్దడంలో డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం చేసిన సేవలను కొనియాడుతూ, దేశం ఆయనకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటుందని అన్నారు. ఆధునిక భారత సైనిక శక్తి ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తోందని, ఆపరేషన్ సింధూర్ కేవలం నాలుగు రోజుల యుద్ధంతో భారతదేశం శక్తి ప్రపంచానికి తెలిసిందని, నిర్ధారిత తీవ్రవాద స్థావరాలపై దాడి చేసిందని, బ్రహ్మోస్, అగ్ని వంటి క్షిపణుల పట్ల ప్రపంచ దేశాలు ఆసక్తి చూపుతున్నాయని తెలిపారు. 2014 తరువాత దేశంలో నిజమైన సాంస్కృతిక స్వాతంత్ర్యం, జాతీయ గౌరవం పెరిగిందని విదేశీ పరిశీలకులు, పత్రికలు కూడా గుర్తించారని చెప్పారు. గ్రామాల్లో ఆధ్యాత్మిక కార్యక్రమాలు, దేవాలయ నిర్మాణాలు మంచివే అయినప్పటికీ, వాటితో పాటు హిందువుల ఐక్యత, దేశభక్తి అత్యంత అవసరమని పిలుపునిచ్చారు. సంఘ శతజయంతి ఉత్సవాల సందర్భంగా ప్రతి స్వయంసేవక్ కార్యవిస్తరణలో మరింత చురుకుగా పాల్గొని శక్తివంతమైన, దృఢమైన భారత నిర్మాణానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఖండ కార్యవాహ్ వేల్పుల స్వామి యాదవ్, నగర కార్యవాహ్ చెంగళి మహేష్, కుర్మ మల్లారెడ్డి, తోపారపు రవీందర్, బోడ్గం మోహన్ జీ, ఎద్దండి ముత్యంపు రాజు, డాక్టర్ తురగ రాజరెడ్డి, బొమ్మకంటి రాంగోపాల్, గాజెంగి అశోక్, సదుల అశోక్, చంద రమేష్, మామిడాల లక్ష్మీనారాయణ, కుర్మ చిన్న మల్లారెడ్డి, పటేల్ రాము, శంకర్ జీ, కూనారపు భూమేష్, పుర్రె శ్రీధర్, భూమాగౌడ్ తదితరులతో పాటు సుమారు 110 మంది స్వయంసేవకులు పాల్గొన్నారు.

# యువజన కాంగ్రెస్ డ్రగ్స్ టెస్ట్ వైట్ ఛాలెంజ్ విషయంలో ఎల్బీనగర్ చౌరస్తాలో తీవ్ర ఉద్రిక్తత

### రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జెక్కిడి శివ చరణ్ రెడ్డి అరెస్ట్




ఎల్బీనగర్ 19 మార్చి బుధవారం యువజన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకవత్వం ఇచ్చిన పిలుపు మేర ఎల్ బి నగర్ అంబేద్కర్ విగ్రహ కూడలిలో డ్రగ్స్ టెస్ట్ కోసం ఎల్ బి నగర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఎల్బినగర్ చౌరస్తాకు తరలివచ్చారు.ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి మాట్లాడుతు నా కుటుంబం సభ్యులు మరియు కాంగ్రెస్ నాయకులతో కలిసి వచ్చి డ్రగ్స్ టెస్ట్ కు వస్తే ఎల్ బి నగర్ ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి బయపడి తన గంజాయి బ్యాచ్ తో వచ్చి టెస్ట్ లకు ఇవ్వకుండా బి ఆర్ ఎస్ నాయకులు తమ చిత్త శుద్ధి నిరూపించు కోకుండా గొడవలు సృష్టించి సమస్య ను పక్క దారి పట్టించాలను కోవడం సిగ్గు చేటని ఆరోపించారు. శాంతి యుతంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు టెస్ట్ లు ఇస్తుంటే కావాలని గొడవ చేయడం ఏమిటి అని ప్రశ్నించారు. ఇపటికైనా ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి తన అనుచరులు డ్రగ్స్ టెస్ట్ చేపించుకొని వైట్ చాలంజ్ కు కట్టుబడి ఉండాలని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈగల్ టీమ్ ఏర్పాటు చేసి తెలంగాణ ను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా చూడాలి అనుకుంటున్నారని వెల్లడించారు. బి ఆర్ ఎస్ నాయకులు మాత్రం డ్రస్సు తీసుకుంటూ తెలంగాణ రాష్ట్రానికి చెడ్డ పేరు తేవాలని చూస్తున్నారని, ఇలాంటి సంఘవిద్రోహక కార్యకలాపాలను యూత్ కాంగ్రెస్ అడుగు అడుగున అడ్డుకుంటుందని శివ చరణ్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమములో టీ పి సి సి మెంబెర్ జక్కిడి ప్రభాకర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ దరపెల్లి రాజశేఖ రెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుర్రం శ్యామ్ చరణ్ రెడ్డి, యరల రామ్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్నాల జైపాల్ రెడ్డి, బుడ్డ సత్యనారాయణ, అశోక్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు చెన్నగోని రవీందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు, మహిళా సోదరి మణులు, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో పరాభవ నామ సంవత్సర ఉగాది పంచాంగ శ్రావణం

### హాజరైన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి-లింగస్వామి



సశీస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పంచాంగ శ్రవణం ఆలయ పురహితులు బ్రహ్మర్షి పగిడిమర్రి శ్రీనివాస శర్మ నిర్వహించారు ఈ కార్యక్రమానికి సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి-లింగస్వామి హాజరై ఆలయములో ప్రత్యేక పూజలు నిర్వహించారు..ఆలయంలో పంచాంగ శ్రవణం అనంతరం భక్తులకు ఉగాది పచ్చడి అందజేశారు.ఈ పూజ కార్యక్రమం రామలింగేశ్వర స్వామి దేవాలయ అధ్యక్షుడు వడ్డేపల్లి రాములు సాగర్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జక్కిడి చంద్రారెడ్డి,వార్డు నెంబర్లు, మందుగుల బాలకృష్ణ, పందుల యాదగిరి గౌడ్, బల్లురి శివ, చిలువేరు రమాదేవి శంకర్, కట్ల వనజ భాస్కర చారి, కమిటీ సభ్యులు, గ్రామస్తులు మోగుదాల సత్తయ్య గౌడ్, పాలకూర గిరి గౌడ్, సతీష్ గౌడ్, ఉప్పల రాజయ్య, జక్కల యాదయ్య, చిలువేరు అంజయ్య, ఉప్పల కృష్ణ, నీళ్ల ముత్యాలు, యాదయ్య, సూర రాజయ్య, క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్, గునిగంటి రాజు గౌడ్, బద్దుల పెద్ద మురళి యాదవ్, మారగొని శంకర్ గౌడ్, ఎర్రోళ్ల లింగస్వామి, కరోబార్ పున్నం యాదగిరి, బానోతు కిరణ్ నాయక్, రెవన పెల్లి గోపాల్, రిపోర్టర్ సింగం కృష్ణ, పెద్దగోనిగిరి గౌడ్, కొశీశెట్టి ప్రవీణ్ గుజ్జుల మునయ్య, ప్రవీణ్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం





దేవరకొండ మార్చి 19 వార్త మిర్రర్ :వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్ గ్రేటర్ దేవరకొండ ఆధ్వర్యంలో పరాభవ నామ సంవత్సర పంచాంగం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం ఆవరణంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ ఆవిష్కరించారు .ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ వనిత గ్రేటర్ దేవరకొండ అధ్యక్షురాలు పందిరి జ్యోతి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చీదెళ్ల వెంకటేశ్వర్లు వాసవి క్లబ్ వనిత గ్రేటర్ దేవరకొండ కార్యదర్శి బెజవాడ మల్లేశ్వరి సత్యం వాసవి వనిత క్లబ్ గ్రేటర్ దేవరకొండ కోశాధికారి ఆలంపల్లి శిరీష మురళి గారు వాసవి క్లబ్ కార్యదర్శి బెలిదే రవీందర్ వాసవి క్లబ్ కోశాధికారి పందిరి వెంకన్న వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ ఆలంపల్లి పద్మ జోన్ చైర్మన్ కొత్త సావిత్రి ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్స్ గోవిందు కొండయ్య లకుమారపు మల్లయ్య బిలిదే మాధవి మాజీ వాసవి క్లబ్ కోశాధికారి ఇడుకుల పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో పంచాంగ శ్రవణ నిర్వహించారు పంచాంగ శ్రవణ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు ఘంటసాల సుబ్రహ్మణ్యం ను ఘనంగా సన్మానించారు.

# రాయికల్ మండలం లో ఘనంగా ఉగాది వేడుకలు



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మార్చి 19

జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని అన్ని గ్రామాల్లో ఉగాది పండుగ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఉగాది పురస్కరించుకొని గ్రామాల్లోని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. కిష్టంపేట లోని శ్రీ శివ భక్త మార్కండేయ, శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి, శ్రీ జ్ఞాన సరస్వతి మాత దేవాలయం, అల్లీపూర్ లోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం, పద్మశాలి సేవా సంఘం, రాయికల్ హనుమాన్ దేవాలయలో, భూపాతిపూర్ గ్రామపంచాయతీ వద్ద గల హనుమాన్ దేవాలయం తో పాటు పలు గ్రామాల్లోని దేవాలయాల్లో పండితులు పంచాంగ శ్రవణం వినిపించారు. ఈ కార్యక్రమంలో గ్రామాల సర్పంచులు, నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# ట్రాక్టర్ రివర్స్ పోటీ విజేతకు ఘన సన్మానం

### - యువ నాయకులు మంగ మల్లేష్

కల్వకుర్తి, మార్చి 19 వార్త మిర్రర్ ప్రతినిధి:- ఉగాది పండుగ సందర్భంగా కల్వకుర్తి మండలం కుర్మిద్ద గ్రామంలో నిర్వహించిన ట్రాక్టర్ రివర్స్ ఈ పోటీలలో ద్వితీయ బహుమతి సాధించిన ఎడ్ల శంకర్‌ను యువ నాయకుడు మంగ మల్లేష్ శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గ్రామాల్లో అనేక రకాల ఆటలు ఉన్నప్పటికీ ట్రాక్టర్‌ను రివర్స్‌లో నడపడం ప్రత్యేకమైన నైపుణ్యంతో కూడుకున్నదని అన్నారు. ఇలాంటి పోటీలను నిర్వహించిన గ్రామ సర్పంచ్ కృష్ణా రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.డ్రైవర్ల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించేందుకు ఈ తరహా పోటీలు ఎంతో ఉపయోగకరమని, గ్రామీణ యువతకు ఇది మంచి వేదికగా నిలుస్తుందని చెప్పారు. తమ గ్రామానికి చెందిన యువకుడు ఈ పోటీలో విజయం సాధించడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు.ముున్ముందు ఇలాంటి పోటీలను తమ ఊరిలో కూడా నిర్వహించి డ్రైవర్లను మరింతగా ప్రోత్సహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో. ఎముక వెంకటేష్,అనగన్ల భీమయ్య, కొల్ల అజయ్,సేవకుల కృష్ణ, మంగ వెంకటేష్ , అల్లం మల్లేష్, ఉల్పర శివ, తదితరులు పాల్గొన్నారు.



# ఊర్కొండపేటలో ఘనంగా ఉగాది వేడుకలు

కల్వకుర్తి మార్చి 19 వార్త మిర్రర్ ప్రతినిధి:- ఉర్కొండ మండలం ఊర్కొండపేట గ్రామంలో ఉగాది పండుగను గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. తెలుగు సంవత్సరాది సందర్భంగా గ్రామంలోని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కొత్త సంవత్సరాన్ని ఆహ్వానించారు.ఈ సందర్భంగా ప్రముఖ అర్చకులు దత్తాత్రేయ శర్మ పంచాంగ శ్రవణం కార్యక్రమాన్ని నిర్వహించారు. నూతన సంవత్సరానికి సంబంధించిన రాశి ఫలాలు, వర్షపాతం, పంటల దిగుబడి, దేశకాల పరిస్థితులపై భక్తులకు వివరించారు. ఈ సంవత్సరం అందరికీ శుభప్రదంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ అబ్దుల్ రషీద్, ఉప సర్పంచ్ రేపాని శ్రీనివాసులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ..తెలుగు ప్రజల ముఖ్య పండుగ అయిన ఉగాదిని గ్రామస్థులు ఐక్యంగా జరుపుకోవడం ఆనందదాయకమని తెలిపారు. ఈ క్రోధినామ సంవత్సరం గ్రామానికి సుఖశాంతులు, అభివృద్ధి తీసుకురావాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు మరియు పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### డా, ర్యాకల శ్రీనివాస్ కు ఉగాది శుభాకాంక్షలు తెలిపి అరుదైన మొక్కను అందించిన ప్రకృతి ప్రేమికుడు ఉడత రాజు

#### గ్రామస్తుల భాగ్యస్వామ్యంతో పల్లె ప్రకృతి వనం జిల్లాకు మోడల్ గా తీర్చిదిద్దుతాం

#### - డా, ర్యాకల శ్రీనివాస్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామంలోని పల్లె ప్రకృతి వనంలో డాక్టర్ రాకల శ్రీనివాస్ ని మర్యాదపూర్వకంగా కలిసి ఉగాది శుభాకాంక్షలు తెలిపి అరుదైన మొక్కని అందించిన ప్రకృతి ప్రేమికులు ఉడత రాజు ఈ సందర్భంగా డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామంలో పచ్చదనం పెంచడం హర్లాదకరమైన వాతావరణం పల్లె ప్రకృతి వనాలను సంరక్షించడం అత్యంత ముఖ్యమని అన్నారు. గ్రామ ప్రజల భాగ్యస్వామ్యంతో పల్లె ప్రకృతి వనం జిల్లాకే మోడల్ గా తీర్చిదిద్దుతామని తెలిపారు, నేటి ఈ వనాలే ఆక్సిజన్ అందించడంతోపాటు భావితరాలకు స్వచ్ఛమైన గాలిని పచ్చని ప్రకృతిని అందిస్తాయని తెలిపారు మా పల్లె ప్రకృతి వనంలో అరుదైన మొక్కను అందించిన ఉడత రాజును అభినందించారు



# ట్రాక్టర్ రివర్స్ పోటీలతో కుర్మిద్దలో ఉగాది జోష్


కల్వకుర్తి, మార్చి 19 వార్త మిర్రర్ ప్రతినిధి:- ఉగాది పండుగ సందర్భంగా కుర్మిద్ద గ్రామంలో ప్రత్యేకంగా ట్రాక్టర్ రివర్స్ పోటీలను కన్నుల పండుగగా నిర్వహించినట్లు గ్రామ సర్పంచ్ పుల్లగుర్ల కృష్ణా రెడ్డి తెలిపారు.ప్రతి సంవత్సరం ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ఈ పోటీలను నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ పోటీల్లో ట్రాక్టర్‌ను రివర్స్‌లో 100 మీటర్ల దూరం వరకు నిర్దిష్ట నిబంధనలతో నడిపే విధంగా పోటీలు ఏర్పాటు చేశారు.విజేతలకు ఆకర్షణీయమైన బహుమతులు అందజేశారు. ప్రథమ బహుమతిగా రూ“10,000, ద్వితీయ బహుమతిగా రూ“5,000 నగదు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన గ్రామస్తులు,యువకులకు సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాగరాజు, వార్డు సభ్యులు సిల్వర్ బలరాజ్, అందుగుల ప్రియాంక, కుమార్ వెంకటస్వామి, మంజుల, కాలే పార్వతమ్మ, పర్వతాలు, బి. సూర్యనారాయణ, బిసా బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.అదేవిధంగా బీజేపీ కార్యకర్తలు సైదులు గౌడ్, రాఘవేందర్, కాలే సాయిలు, బిసా శివ, వంగ సురేందర్ రెడ్డి, శివ, పడకల్ కృష్ణ కూడా హాజరయ్యారు. నిర్వాహకులు గంగాపురం శివ, కాలే శివకృష్ణ, గున్న శ్రీకాంత్ పాల్గొన్నారు. గ్రామ పెద్దలు పర్వతాలు గౌడ్, పడకల్ సత్తయ, గుత్తి దశరతం, కుర్మిద్ద తండా బీజేపీ ఉప సర్పంచ్ మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# కన్నీళ్లను తుడిచిందెవరు?

మునుగోడు ఎన్నికల్లో మునిగేది ఎవరు? తేలేది ఎవరు? అని రాష్ట్రమంతా ఉత్కంఠతో ఎదురుచూస్తున్న సందర్భం.ఓటు మాకే వేయాలంటే, మాకే వేయాలని మునుగోడు ప్రజలకు విజ్ఞప్తులు వెల్లువెత్తుతున్నాయి. ఇలాంటి ఉత్కంఠలు, కీలక రాజకీయ మలుపుల మధ్య నిజాల్ని అబద్ధాలుగా, అసత్యాలను సత్యాలుగా చేసే టక్కుటమార గజకర్ణ గోకర్ణ విద్యలన్నీ మునుగోడు నియోజకవర్గంలో ఏ బజారులో చూసినా, ఏ వీధిలో చూసినా కళ్లకు కట్టినట్టు కనిపిస్తున్నాయి. ఇలాంటి సమయాల్లో ఎవరికి ఓటు వేయాలి? అన్నది నిర్ణయించుకునే ముందు ఏ పార్టీ మునుగోడు ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేసిందో తెలుసుకోవాలి. నల్గొండ జిల్లాలో, మునుగోడు ప్రాంతంలో ఫ్లోరోసిస్ భూతం ఎన్ని రూపాల్లో ప్రజలను ఇబ్బంది పెట్టిందో, ఆ ప్రాంతానికి ఎంత నరకం చూపిందో, మనుషుల్లోని జవజీవాలను, మట్టిలోని సారాన్ని పీల్చేసుకొని ఎందరు మనుషుల ప్రాణాలను గుంజిందో, పంటలను చంపిందో.. విముక్తి ఎప్పుడని కాలమే కళ్లల్లో వొత్తులేసుకొని ఎదురుచూసిందో కదా! నల్గొండ జిల్లాలో నీళ్లందని దుక్కులు, గుక్కెడు నీళ్లు దొరకక గొంతెండిన వైనాలు ఎన్నెన్నో. మంచి నీళ్ల కోసం మూడు నాలుగు రోజులు ఎదురుచూసి ఊరంతా వంతులవారీగా బిందెలతో క్యూలు కట్టిన దృశ్యాలెన్నో కదా. మనిషి రూపంలో ఉండి అవయవాలన్నీ దెబ్బ తిని, పళ్ళు గార బట్టి, దేహాలు వంకర్లు కొంకర్లు తిరిగిపోయి అంగవైకల్యాలతో జీవితాంతం అల్లాడుతూ ఎత్తు పెరగక మరుగుజ్జులుగా మారిపోయిన దుఃఖ గాథలు ఎన్నెన్నో. ఆ కన్నీటి కథలను దినపత్రికల్లో, ఎలక్ట్రానిక్ మీడియాలో చూసి ప్రపంచం నివ్వెరపోయింది కానీ ఆనాటి పాలకులు మాత్రం కనికరం చూపలేదు. అటు ప్రకాశం, ఇటు నల్లగొండ జిల్లాలు ప్రపంచంలోనే అత్యధికంగా ఫ్లోరోసిస్ నిండి ఉన్న ప్రాంతాలని ఆరోగ్య సంస్థలు ప్రకటించాయి. జలసాధన సమితి ఉద్భవించింది. దుశ్చర్ల సత్యనారాయణ తన ఉద్యోగాన్ని వదిలిపెట్టి జల ఉద్యమ సాధకుడై సాగాడు. డాక్టర్ రాజారెడ్డి లాంటి సామాజిక వైద్యులు ఫ్లోరోసిస్ పీడిత ప్రాంతాలకు వచ్చి తపన పడ్డారు. ఫ్లోరోసిస్ విషాన్ని పారద్రోలి గంగమ్మను ఈ నేల మీద ప్రవహింపజేసే పరమశివుని కోసం ఈ ప్రాంతం ఎదురుచూసింది. దశాబ్దాల తరబడి కృంగి కృశించిపోయిన ఈ దుర్భిక్ష ప్రాంతాలపైన నాటి నాయకులు కుప్పలు తెప్పలుగా ఓట్ల కోసం, సీట్ల కోసం వాగ్దానాల వర్షాలు కురిపించారు. కానీ సమస్యలను పరిష్కరించలేదు. ఈ అత్యాధునిక గ్లోబల్, మహా గొప్ప ప్రపంచంలో తెలంగాణ రాష్ట్రం వచ్చేవరకు కూడా ఇటువంటి దారుణమైన



పరిస్థితిని మునుగోడు ప్రాంతం ఎదుర్కొంది. ఆ నాయకులు అప్పుడేం మాట్లాడారు? ఇప్పుడేం మాట్లాడుతున్నారు? ఒక్కసారి మననం చేసుకోవాలి. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పాదయాత్ర చేసుకుంటూ నల్లగొండ జిల్లాకు, మునుగోడు ప్రాం తానికి వచ్చి ఇక్కడి ప్రజల బాధలను చూసి కన్నీరు మున్నీరైన కల్వకుంట్ల చంద్రశేఖర రావు 'చూడు చూడు నల్లగొండ%ొా% గుండె మీద ఫ్లోరైడ్ బండ' అంటూ దుఃఖంతో స్వ యంగా పాట రాశాడు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకుంటేనే ఫ్లోరోసిస్‌కు విరుగుడు అని గర్జించాడు. కొత్తగా ఓటు హక్కు వినియోగించుకోబోతున్న ఈ తరం యువతరం ఈ విషయాలపై దృష్టి పెట్టాలి. మీ వూరి వాళ్లు మంచి వయసులో కుక్కి మంచంలో పడి ఎందుకు నవిసిండ్రో, పంటలు పండక, మంచినీళ్లు కూడా దొరకక మన తల్లులు కోసుల్ల కొద్ది నడిచి కన్నీళ్లతో ఎట్లా కాలం వెళ్లదీశారో ఈ తరం తెలుసుకోవాలి. ప్రపంచ చరిత్ర, దేశ చరిత్ర, దేశ దేశాల పోరాటాలను పరీక్షల కోసం చదవడం మాత్రమే కాదు. నీ ఊరి చరిత్రను నీ ప్రాంత చరిత్రను ఒక్కసారి వెనుతిరిగి 40 ఏండ్లుగా, నీళ్ల కోసం, సరైన వైద్యం కోసం తమ బిడ్డలకు మంచి చదువు కోసం మన అయ్యలు, అమ్మలు, తాతలు, ముత్తాతలు ఎంతెంత ఇబ్బందులు పడ్డరో, ఈనాటి ఒక మంచి స్థితి కోసం అదే నేలలో ఎన్నెన్ని పోరాటాలు చేశారో ఓ యువకులారా!! ఓ నవతరం శక్తులారా!! ఒక్కసారి మీ వూరి చరిత్రను మీరు తెలుసుకోండి. మీ పూర్వీకులు పడ్డ బాధలు చూడండి. మీ వూర్లలో ఇప్పటికీ కనిపిస్తున్న అమరుల స్తూపాలను చూడండి. వాళ్లెందుకు ఈ నేల కోసం పోరాడారో? ఎందుకు అసువులు బాసారో? వాళ్లు ఏం కలలు కన్నారో? ఒక్కసారి తెలుసుకోండి. మీ వూర్లలో గత నాలుగు దశాబ్దాల క్రితం పరిస్థితులు ఎట్లుండె? మీ వూర్లో పెద్దలనడిగి సమగ్రంగా విషయాలు తెలుసుకోండి. అప్పుడు మాత్రమే మీకు వాస్తవాలు తెలుస్తాయి. ఆనాడు మన వూర్లలో అవ్వలు, అయ్యలు ఎందుకు మహత్తర వీర తెలంగాణ పోరాటంలోకి దూకారో తెలుస్తది. ఆనాడు 1969 తొలి దశ పోరాటం, 2001 ఏప్రిల్ 27 నుంచి ఒక మహోద్యమంగా కదిలిన మలిదశ పోరాటాలలో తమ తమ వూర్లల్లో ఏం జరిగిందో ఈ తరం తప్పక తెలుసుకొని తీరాలి. ఈ అధ్యయనాలు లేకపోతే నీళ్ల కోసం మునుగోడు ఎట్లా కన్నీళ్లు పెట్టుకుందో తెలియదు. ఇప్పుడు మీ ఇళ్ల ముందుకు, మీ ఇంటింటికి మిషన్ భగీరథ నీళ్లు ఎట్లా వచ్చాయో తెలుసుకోవాలంటే చరిత్ర పేజీలు తిరగేయాలి. మిషన్ కాకతీయతో మీ వూరి చెరువులెట్లా నిండాయో చూడటమే కాకుండా ఇదే చెరువును కాస్త కాలాన్ని వెనక్కి జరిపి చూస్తే ఎండి నెర్రెలు బారి తుమ్మలతోపుగా కనిపిస్తది. ఈ మార్పును గమనించాలి. లేకపోతే ఇప్పుడు ఓట్ల కోసం ఏది బడితే అది మాట్లాడే వాళ్ల మాటలే నిజమనుకుంటారు. కులం పేరుతో మతం పేరుతో అబద్ధాలనే ప్రచారం చేసి రెచ్చగొట్టే కుల మత శక్తుల మాటలనే నమ్ముతరు. మార్పు కోసం నిలిచిన వారిని మరిపించి మతాన్ని, కులాన్ని రెచ్చగొట్టే వారి నుంచి సమాజాన్ని రక్షించుకోవాలంటే యువ శక్తులే ఈ పనికి పూనుకోవాలి. మిషన్ భగీరథ మన చౌటుప్పల్ నుంచే ఎందుకు మొదలైంది అన్నది అవగతం చేసుకోవాలి. మన మునుగోడు నుంచి మొదలైన మిషన్ భగీరథ పథకం తెలంగాణలో ఇంటింటికి నల్లా నీళ్లలాగా ఎట్లా మారిందో అవగాహన చేసుకోకపోతే మార్కెట్లో సరుకుల్లాగా అమ్ముతున్న అబద్ధాలే నిజం అనుకునే ప్రమాదం ఉంది. మొదట సమాజాన్ని ఈ ప్రమాదం నుంచి కాపాడకపోతే ప్రజాస్వామ్యమే ప్రమాదంలో పడుతుంది.



# పల్లెలే పట్టుగొమ్మలు

దేశాన్ని పునర్నిర్మించుకోవాలంటే అట్టడుగుస్థాయి నుంచి బడుగు బలహీనవర్గాలు అభివృద్ధి చెందాలని మహాత్మా గాంధీజీ అన్నారు. గ్రామస్థాయి నుంచే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన భావించారు. ముఖ్యంగా గ్రామ పరిపాలనలో వికేంద్రీకరణ జరిగితేనే గ్రామాల ప్రగతి విరాజిల్లుతుందని గాంధీజీ బలంగా నమ్మారు. నాడు మహాత్మాగాంధీ అన్న మాటలు నేడు తెలంగాణలో ఆవిష్కృతమవుతున్నాయి. ఫలితంగా గాంధీ మార్గంలోనే తెలంగాణలో గ్రామీణ పరిపాలన కొనసాగుతున్నది. ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో కొనసాగుతున్న దార్శనిక పాలనకు పలురంగాల్లో కేంద్రం ఏటా ప్రకటిస్తున్న అవార్డులే గీటురాయిగా నిలుస్తున్నాయి. తెలంగాణ ఆవిర్భావ అనంతరం రాష్ట్రంలోని గ్రామాలు ఊహించనివిధంగా మార్పు చెందాయి. ముఖ్యంగా నెర్రెలు బారిన బీడు భూములు ఇప్పుడు పచ్చగా కళకళలాడుతున్నాయి. 1.34 కోట్ల ఎకరాల్లో రైతులు తమ భూములను సాగు చేస్తున్నారు. ఇది సీఎం కేసీఆర్ దార్శనిక పాలన వల్లే సాధ్యమైంది. కాగా, గత ఐదేండ్లలో తెలంగాణ రాష్ట్రం 'రైస్ బౌల్ ఆఫ్ ఇండియా'గా అవతరించింది. రాష్ట్రంలో వ్యవసాయరంగం పురోగతి చెందిన కారణంగా వ్యవసాయానుబంధ రంగాలకు సైతం ప్రాధాన్యం పెరిగింది. ఫలితంగా కులవృత్తులపై ఆధారపడేవారికి నేడు చేతినిండా పని దొరుకుతున్నది. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'పల్లె ప్రగతి' కార్యక్రమం ద్వారా గ్రామాలు అభివృద్ధికి నోచుకున్నాయి. అందుకే కేంద్ర ప్రభుత్వం ప్రకటించే 'పల్లె ప్రగతి' అవార్డుల్లో తెలంగాణ రాష్ట్రం అగ్రభాగాన నిలుస్తున్నది. ప్రధానంగా ప్రతి గ్రామపంచాయతీకి 'ట్రాక్టర్', 'ట్రాలీ', 'ట్యాంకర్', 'వైకుంఠధామం', 'డంపింగ్‌యార్డ్', 'నర్సరీ', 'పల్లె ప్రకృతి వనం' వంటి సదుపాయాలు ప్రజలకు అందుబాటులోకి వచ్చాయి. గ్రామీణ ప్రజలకు విద్యుత్ నిరంతరాయంగా అందుతున్నది. రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ సమగ్రాభివృద్ధికి ప్రతి నెల రూ.227.50 కోట్లు గ్రాంట్లుగా విడుదల చేస్తున్నది. వీటిలో గ్రామ పంచాయతీలకు రూ.210.44 కోట్లు, మండల పరిషత్‌లకు రూ.11.37 కోట్లు, జిల్లా పరిషత్‌లకు రూ.5.69 కోట్లు అందుతున్నాయి. ఈ నిధులతో అభివృద్ధి పనులు సాఫీగా సాగుతున్నాయి. దీనిఫలితంగా ఈ ఏడాది ఫిబ్రవరిలో, కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ 'సన్సద్ ఆదర్శ్ గ్రామ్ యోజన' కింద పది ఉత్తమ గ్రామాలను ప్రకటించింది. అందులో తెలంగాణ నుంచే ఏడు గ్రామాలుండటం అభినందనీయం. అలాగే కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ ప్రకటించిన వార్షిక అవార్డుల్లోనూ 19 గ్రామాలు జాతీయ అవార్డులను కైవసం చేసుకున్నాయి. గతంలో కరీంనగర్ జిల్లాలోని సైదాపూర్ మండలంలోని వెన్నంపల్లి గ్రామం 'సన్సద్ ఆదర్శ్ గ్రామ్ యోజన' కింద మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నది. సిరిసిల్ల ఉత్తమ జిల్లా పరిషత్ అవార్డును, చందాపూర్, వనపర్తి-బాల స్నేహపూర్వక గ్రామ పంచాయతీ అవార్డు (2020-21) గెలుచుకున్నది. ఉత్తమ జిల్లా పరిషత్ అవార్డు సిరిసిల్ల, ఉత్తమ మండలాలుగా పర్వతగిరి (వరంగల్), పెద్దపల్లి, తిరుమలగిరి (సూర్యాపేట), కొడిమ్యాల (జగిత్యాల) నిలిచాయి. అంటే 'పల్లె ప్రగతి'లో భాగంగా పరిశుభ్రత, మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టిసారించడం ద్వారానే గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందుతున్నాయి. దీని ఫలితంగా తెలంగాణ గ్రామ పంచాయతీలకు 'దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ పంచాయతీ సశక్తికరణ్ పురస్కార్', 'చైల్డ్ ఫ్రెండ్లీ గ్రామ పంచాయతీ అవార్డు', 'గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక అవార్డు', 'నానాజీ దేశ్‌ముఖ్ రాష్ట్రీయ గౌరవ్ గ్రామసభ పురస్కారం' అనే నాలుగు విభాగాల కింద అవార్డులు రావడం తెలంగాణ సర్కారు పనితీరుకు నిదర్శనం. రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణాభివృద్ధికి సైతం బడ్జెట్‌లో పెద్దపీట వేస్తున్నది. ప్రభుత్వం ప్రవేశపెట్టే మొత్తం బడ్జెట్‌లో 2022-23 ఆర్థిక సంవత్సరంలో గ్రామీణాభివృద్ధికి రూ.8,557 కోట్లను కేటాయించింది. ఇది గత ఏడాదిలో గ్రామీణ అభివృద్ధికి కేటాయించిన నిధుల కంటే 18 శాతం అధికం. అందులో ఏకంగా రూ.1,460 కోట్లు 'మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ' పనులకు కేటాయించడం గొప్ప విషయం. గ్రామాల అభివృద్ధిలో ప్రభుత్వంతో పాటు అధికారులు, ప్రజల సహకారం కూడా అవసరం. ఆ దిశగా రాష్ట్రంలోని గ్రామాలు అభివృద్ధి చెంది మరిన్ని అవార్డులు కైవసం చేసుకోవాలని ఆశిద్దాం.

# దేశాన్ని కాపాడుకుందాం



నరేంద్రమోదీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తరువాత దేశ ఆర్థిక, సామాజిక పరిస్థితులు దారుణంగా దిగజారుతున్నాయి. మన్ కీ బాత్, మేక్ ఇన్ ఇండియా, ఒకే దేశం ఒకే పన్ను, ఒకే విధానం నినాదాలతో ప్రజలకు కుచ్చుటోపీ పెడుతున్నారు. ఆయన మాటలకు, చేతలకు పొంతన లేదు. కానీ ఇవేమీ పట్టించుకోని బీజేపీ, దాని మాతృ సంస్థ ఆర్‌ఎస్ఎస్ దేశాన్ని హిందూ రాష్ట్రంగా మార్చడానికి వడివడిగా అడుగులు వేస్తున్నాయి. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చి 8 ఏండ్లు గడుస్తున్నప్పటికీ కొత్తదనం లేకపోవడం, ప్రభుత్వ రంగ సంస్థలను పూర్తిగా ధ్వంసం చేస్తూ ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ పేరుతో కంపెనీలను తెగనమ్ముతున్నది. గ్యాస్, పెట్రోల్, డీజిల్ లాంటి ధరలు అడ్డగోలుగా పెంచి పేద ప్రజల కొనుగోలు శక్తిని హరిస్తున్నది. గుజరాత్ నుంచి ప్రారంభమైన మోదీ కాషాయీకరణ విధానం దేశమంతా విస్తరింపజేయడమే లక్ష్యంగా బీజేపీ సాగుతున్నది. అన్ని రాష్ట్రాల్లో అధికారం తమకే చెందాలనే దురుద్దేశంతో ప్రాంతీయపార్టీలు, జాతీయ పార్టీలు అని తేడా లేకుండా బీజేపీయేతర పార్టీలు అధికారంలో ఉన్నచోట ప్రభుత్వంలో చిచ్చుపెడుతున్నది. అక్రమంగా అధికారాన్ని హస్తగతం చేసుకుంటున్నది. ఇప్పుడు దక్షిణ భారతదేశంలో అధికార సాధనే లక్ష్యంగా చాలా సీరియస్‌గా పావులు కదుపుతున్నది. భారతదేశాన్ని కాస్తా హిందూ దేశంగా మార్చాలనే దురుద్దేశపూరిత ఆలోచన బీజేపీలో ఉన్నది. ప్రశ్నించే గొంతుకలను నొక్కివేస్తున్నది. వారికి వ్యతిరేకంగా మాట్లాడిన వారిపై ఈడీ, ఐటీ, సీబీఐ దాడులు చేపిస్తూ రాజకీయ ప్రభావాన్ని తగ్గిస్తున్నది. మతోన్మాద, నియంతృత్వ, ఫాసిస్టు, ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న మోదీ మరోసారి అధికారంలోకి వస్తే మరింత రెచ్చిపోయే ప్రమాదం పొంచివున్నది. బీజేపీ దూకుడును అడ్డుకోవడానికి ప్రతిపక్షపార్టీలు కూడా దూకుడుగానేవ్యవహరిస్తున్నాయి. ప్రాంతీయ పార్టీలు ఆయా రాష్ట్రాల్లో తమ ఉనికిని నిలబెట్టుకుంటున్నాయి. చాలా రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలే అధికారంలో ఉన్నాయి. అయితే ప్రాంతీయ పార్టీల అధికారాన్ని కూల్చే ప్రయత్నంలో బీజేపీ ఉన్నది. అధికారం కోసం అర్రులు చాచే రోజుల్లో సైతం ప్రజాశ్రేయస్సే లక్ష్యంగా సీపీఐ పని చేస్తున్నది. అక్టోబర్ 16న 'సేవ్ నేషన్' పేరుతో నిర్వహించే జాతీయ సదస్సులో బీజేపీకి వ్యతిరేకంగా పోరాడుతున్న పార్టీలను ఒకతాటిపై తీసుకువచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నది. బీజేపీతో కలిసి బీహార్‌లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన నితీష్‌కుమార్, దానితో విభేదించి ఆర్జేడి, వామపక్షాలతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. బీజేపీకి వ్యతిరేకంగా జరుగుతున్న పరిణామాలకు బీహార్‌ను ఒక ఉదాహరణగా తీసుకొవచ్చు. మరోవైపు తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ బీఆర్ఎస్ ద్వారా జాతీయ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించేందుకు సిద్ధమవుతున్నారు. సార్వత్రిక ఎన్నికలకు ఇంకా ఏడాదికి పైగానే సమయం ఉన్నప్పటికీ ఇప్పటినుంచే దేశ రాజకీయాలు వేడెక్కుతున్నాయి. దేశ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్న నేపథ్యంలో బీజేపీ వ్యతిరేక కూటమి, అలాగే బీజేపీ, కాంగ్రెస్‌యేతర కూటములపై రకరకాల చర్చలు సాగుతున్నవి. ఇలాంటి పరిస్థితుల్లో వామ పక్షాలు కీలక పాత్ర పోషించాల్సి ఉన్నది. దేశం సంక్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటున్న ప్రస్తుత నేపథ్యంలో సీపీఐ 24వ జాతీయ మహాసభలు విజయవాడలో అక్టోబర్ 14 నుంచి 18 వరకు జరగనున్నాయి. నిరంకుశ, మతోన్మాద, ఫాసిస్టు బీజేపిని 2024లో గద్దె దింపేందుకు సీపీఐ తన వంతు కర్తవ్యాన్ని జాతీయ రాజకీయాలలో నిర్వహిస్తున్నది. అధికారం కోసం అర్రులు చాచే రోజుల్లో సైతం ప్రజాశ్రేయస్సే లక్ష్యంగా, అధికారంలో భాగస్వామి కాకుండా దేశానికి ప్రత్యామ్నాయ ప్రభుత్వాలను అందించిన చరిత్ర వామపక్షాలది. 2004లో దేశానికి అప్పుడప్పుడే ప్రమాదకారిగా మారుతున్న మితవాద ఎన్‌డీఏ ప్రభుత్వాన్ని ఓడించి, యూపీఏ 1 ప్రభుత్వ ఏర్పాటులో వామపక్షాలు కీలక భూమిక పోషించాయి. రానున్న ఎన్నికల్లోనూ కీలక పాత్ర పోషించేందుకు సమాయత్తం అవుతున్నాయి. ఈ నేపథ్యంలో జరుగుతున్న సీపీఐ జాతీయ మహాసభ ద్వారా బీజేపీకి ప్రత్యామ్నాయంగా జాతీయ స్థాయిలో విశాల లౌకిక, ప్రజాతంత్ర , వామపక్ష వేదిక ఏర్పాటుకు రూపకల్పన జరగనున్నది. అక్టోబర్ 16న 'సేవ్ నేషన్' పేరుతో నిర్వహించే జాతీయ సదస్సుకు బీజేపీకి వ్యతిరేకంగా పోరాడుతున్న పార్టీలను ఒకతాటిపై తీసుకువచ్చే ప్రయత్నాలలో భాగంగా బీహార్, కేరళ, తెలంగాణ , తమిళనాడు తదితర రాష్ట్రాల సీఎంలను ఆహ్వానిస్తున్నాము. ప్రతిపక్ష పార్టీల ఐక్యత కోసం జరిగే ప్రయత్నాలకు ఈ మహాసభ ఒక వేదిక కానున్నది.

# సంస్కరణలు అవసరం

దేశంలో అవినీతి, అక్రమాలను అరికట్టడం కేంద్ర దర్యాప్తు సంస్థల బాధ్యత. శాంతి భద్రతలను నెలకొల్పడం పోలీస్ వ్యవస్థ, రక్షణ సంస్థల బాధ్యత. వాటిని ప్రారంభించిన ఉద్దేశం కూడా అదే. కానీ ఇటీవల ఈ సంస్థలను కేంద్ర ప్రభుత్వం రాజకీయ ప్రయోజనాలకు వాడుకుంటోందని విమర్శలు వస్తున్నాయి. ఇది వాస్తవమేనని వార్తా కథనాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో దర్యాప్తు, పోలీస్ సంస్థల పనితీరులో సంస్కరణలు తప్పనిసరిగా మారాయి. ప్రతి దేశంలో ప్రజలు శాంతియుతంగా జీవించడానికి, ఆర్థిక పరమైన, సామాజిక పరమైన నేరాలను అరికట్టడానికి పోలీస్, దర్యాప్తు సంస్థలు అత్యావశ్యకం. కానీ మన దేశంలో నేటికీ బ్రిటిష్ వారి సామ్రాజ్య వాద విధానాలు, పోకడలు, విధి విధానాలు పోలీస్, దర్యాప్తు సంస్థల్లో కొనసాగుతుండటం వల్ల ప్రజలకు సరైన న్యాయం జరగడం లేదు. ఆయా సంస్థల్లో రాజకీయ నాయకులు, పాలకుల ప్రమేయం ఉండటం వల్ల అవి స్వతంత్రంగా పని చేయలేకపోవడం మరో ప్రధాన లోపం. స్నేహపూరిత పోలీసింగ్ విధానంతో ఇటీవల పోలీస్ వ్యవస్థ ప్రజలకు చేరువ అవుతున్నా, నేటికీ న్యాయం జరగడంలో ఆలస్యం అవుతున్నది. దర్యాప్తు, పోలీస్ సంస్థల్లో సిబ్బంది కొరత ముఖ్యంగా ఫోరెన్సిక్ సిబ్బంది తక్కువగా ఉండటం, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం తక్కువగా ఉండటం, దోషులను పట్టుకొని శిక్ష విధించడంలో జాప్యం తదితర కారణాల వల్ల బాధితులకు సత్వర న్యాయం జరగడం లేదు. ఈ నేపథ్యంలో రాష్ట్రాల పోలీసు వ్యవస్థలతోపాటు సీబీఐ, ఐబీ, ఈడీ, ఎన్ఐఏ లాంటి కేంద్ర దర్యాప్తు సంస్థల్లో సంస్కరణలు వేగవంతం చేయాలి. ఆ దిశగా నూతన చట్టాలు చేయాలి. ఆయా సంస్థలకు మౌలిక సదుపాయాలు కల్పించి తగినంత సిబ్బందిని నియమించాలి. ఆ సంస్థలకు రాజ్యాంగ పరిపుష్టి కల్పించాలి. 2024 నాటికి అన్ని రాష్ట్రాల్లో జాతీయ దర్యాప్తు సంస్థ(ఎన్ఐఏ)లను ఏర్పాటు చేస్తామని, దేశంలోని అన్ని జిల్లాల్లో ఫోరెన్సిక్ ల్యాబ్స్ ఏర్పాటు చేసి పరిశోధన వేగవంతం చేస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఇటీవల ప్రకటించారు. ఇది అమలైతే నేరగాళ్ల గుండెల్లో రైళ్లు పరిగెత్తడం ఖాయం. కానీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రాజకీయాల వల్ల, జోక్యం వల్ల ఈ సంస్థల ప్రతిష్ట మసకబారుతున్నది. నిజమైన దోషులకు సరైన శిక్ష పడటం లేదు. ప్రత్యర్థులను వేధించడానికి అధికారంలో ఉన్న ప్రభుత్వాలు, పార్టీలు ఈ సంస్థలను వాడుకుంటున్నాయి. అందుకే ఈ సంస్థల్లో సంస్కరణలు అనివార్యమయ్యాయి. సత్యమేవ జయతే అనే సూక్తి నిజం అవ్వాలంటే ఈ సంస్కరణలు తప్పనిసరి. దేశ ప్రజలందరికీ సరైన న్యాయం జరగాలంటే, వ్యాపారులు స్వేచ్ఛగా వ్యాపారం చేసుకోవాలంటే, రాజకీయ నాయకులు నిర్భయంగా ప్రజా సేవ చేయాలంటే ఈ సంస్కరణలు వెంటనే అమలు కావాలి. 1963లో కేంద్ర ప్రభుత్వ తీర్మానం ద్వారా సీబీఐ ఏర్పాటైంది. మొదట్లో బాగా పని చేసిన ఆ సంస్థ ఆ తర్వాత సిబ్బంది కొరత, కేసుల భారం, రాజకీయ జోక్యం వల్ల ప్రాభవం కోల్పోయింది. నేటికీ ఆ సంస్థకు రాజ్యాంగ పరమైన పూర్తి రక్షణ, విధి విధానాలు, మౌలిక సదుపాయాలు లేవు. ఎల్.పి.సింగ్ కమిటీ, అనేక పార్లమెంటు కమిటీలు ఈ సంస్థను బలోపేతం చేయడానికి పలు సూచనలు చేశాయి. కానీ వాటినీ ఏ ప్రభుత్వమూ అమలు చేయలేదు. మరో కేంద్ర దర్యాప్తు సంస్థ ఇంటిలిజెన్స్ బ్యూరో(ఐబీ)ని బ్రిటిష్ కాలంలో ఏర్పాటు చేశారు. దీనికీ రాజ్యాంగ పరమైన పూర్తి రక్షణ విధివిధానాలు, మౌలిక సదుపాయాలు కల్పించాల్సి ఉండగా నేటికీ కల్పించలేదు. ఆధునిక అవసరాలకు, భారత దేశ స్థితిగతులకు అనుగుణంగా దీన్ని తీర్చిదిద్ద లేదు. దర్యాప్తు సంస్థలు నిజాయితీగా, పారదర్శకంగా, ధైర్యంగా పని చేయడానికి అమెరికాలో కాంగ్రెస్నల్ కమిటీలు సూచనలు ఇస్తుంటాయి. బ్రిటన్‌లో దర్యాప్తు సంస్థలు స్వతంత్రంగా పని చేయడం కోసం రాజ్యాంగ రక్షణ కల్పించారు. ఇలాంటి సంస్కరణలు మన దేశంలోనూ అమలు చేయాలి. ప్రస్తుతం మన దేశంలో 530 ఫోరెన్సిక్ ల్యాబ్స్ ఉన్నాయి. వీటిలో 32 ప్రధానమైనవి, 80 ప్రాంతీయమైనవి, మిగిలిన 418 మొబైల్ యూనిట్లు. 140 కోట్ల జనాభా కలిగిన మన దేశ అవసరాలకు ఈ ల్యాబ్స్ సరిపోవు. 2020లో ఏర్పాటు చేసిన నేషనల్ ఫోరెన్సిక్ సైన్స్ యూనివర్సిటీకి తోడుగా మరో మూడు యూనివర్సిటీలు ఏర్పాటు చేయాలి. ఫోరెన్సిక్ సిబ్బందికి ఈ యూనివర్సిటీల్లో శిక్షణ ఇవ్వాలి. నేరాలకు సంబంధించిన చట్టాలపై వారికి అవగాహన కల్పించాలి. కంప్యూటర్ సైన్స్‌లో నైపుణ్యాలు పెంపొందించుకోవడంలో శిక్షణ ఇవ్వాలి. కొత్తగా ఉద్యోగంలో చేరిన వారికి, ఐదు సంవత్సరాల లోపు తగినంత తర్ఫీదు ఇవ్వాలి.